కామ్రేడ్ వీజీకే మూర్తి సంతాప సభ

విశాలాంధ్ర - సోంపేట : మండలం బారువ గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ వీజీకే మూర్తి సంతాప సభ నిర్వహించారు. వీజీకే మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దున్న సత్యం, గుర్రాల యాదవరావు మాట్లాడుతూ కార్మిక ఉద్యమం నిర్మాణంలో చురుకైన పాత్ర నిర్వహించారని ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పొందర భాస్కర్ బాడిత్య, కర్రి వెంకటరావు, వనిమిన కృష్ణారావు, దున్న లోకనాథం, మహిళలు పాల్గొన్నారు.

సామాన్య జనంలో దివ్యాంగులు కూడా ఒక భాగమే

- దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు
- కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారముతో దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం డివిజన్ పరిధిలోని దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు కార్యక్రమం జిల్లా పరిషత్ సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తో కలసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ శిబిరానికి హాజరైన దివ్యాంగుల వద్దకు వెళ్లి వారి నుండి వినతులు స్వీకరించి వారి సమస్యలు సత్వరం పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. సుమారు రూ.50 లక్షల రూపాయల ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన ఆప్టిమైజ్డ్ వర్క్‌షాప్‌లు, అత్యంత నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ తయారీ సౌకర్యాలతో అధిక నాణ్యత గల పరికరాలను అర్హులను గుర్తించి అందివ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి సదా అందుబాటులో ఉంటామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు అందరూ కలసి ఈ కార్యక్రమని నిర్వహించడం జరుగుతుందన్నారు. పలాస, టెక్కలి, శ్రీకాకుళం డివిజన్లలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. త్రిచక్ర, బ్యాటరీ వాహనాలు కావాలని చాలా వరకు దరఖాస్తులు వస్తున్నాయన్నారు. గతంలో అలింకో వారి సహకారంతో రెండుసార్లు క్యాంపులు నిర్వహించడం జరిగిందని అందుకు ఎం పి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో వలువురి కోరిక మేరకు వికలాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అందున వస్తున్న వినతులు సత్వరం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశం దివ్యంగుల పాలిట గొప్ప వరం అన్నారు. దివ్యాంగులకు వారి అవసరం మేరకు వైద్య నిపుణుల ద్వారా అర్హతను గుర్తించి వారికి అవసరమైన కృత్రిమ అవయువాలు, వినికిడి యంత్రాలు,మూడు చక్రాల సైకిల్, వాకింగ్ స్టిక్స్, తదితర ఉపకరణాలను మంజూరు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారముతో నిర్వహించడం జరుగుతున్నదన్నారు. అర్హత గుర్తించిన ఒకటిన్నర నెలలోపు పూర్తి స్థాయిలో ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. ఒక మంచి ఆలోచనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యరూపమే ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారం అన్నారు. జిల్లాలో ఉన్న దివ్యంగులు అందరూ.. ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులకు ఉవకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడీ కవిత, కార్యాలయ సిబ్బంది వివిధ మండలాల నుండి విభిన్న ప్రతిభావంతులు హాజరయ్యారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కొత్తగా గీత కులాలకు మంజూరైన మద్యం దుకాణాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీఐ కొయిలాడ బేబి ఒక ప్రకటనలో తెలిపారు. మందస మండలంలో శ్రీశయన కులా నికి కంచిలి మండలంలో సెగిడి కులాలకు షాపులు కేటాయించినట్లు తెలిపారు. ఆయా కులాల్లో ఆసక్తి గల వారు సంబంధిత కులధృవీకరణపత్రాలతో ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 7వ తేదీన శ్రీకాకుళంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ విధానంలో షాపు యజమానులను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. పూర్తి వివరాలకు సోంపేట ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

తోట రాముకు చేయూత సంస్థ సన్మానం

విశాలాంధ్ర - ఆమదాలవలస : పురపాలక సంఘ పరిధి ఏడవ వార్డు చింతాడకు చెందిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ డైరెక్టర్ తోట రాములను యువత సంస్థ విశాఖపట్నంలో ఘనంగా సన్మానించింది. రాములకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు అందించారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ డైరెక్టర్గా విశేష సేవలు అందించిన రాములు కు చేయూత సోషల్ సర్వీసెస్ ఆర్గనై జేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేసి విశాఖపట్నం గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో సన్మానించారు. సంస్థ జాతీయ డైరెక్టర్ డాక్టర్ ఆమోస్ జీన్స్, సుప్రీంకోర్టు న్యాయవాది కె కరుణాకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై ఎస్ చిన్నారావు, చేతుల మీదు గా రామును సత్కరించి అవార్డు ప్రశంసా పత్రం అందించారు. రాముకు అవార్డు రావడంపై స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, జిల్లా దళిత సంఘం నాయకులు యడ్ల ఈశ్వరరావు, గుర్రాల చినబాబు, అదపాక గౌర్నాయుడు, పొన్నాడ అప్పలసూరి, ఇల్లాకుల ప్రభాకర్, సూర్యప్రకాశరావు, సవలాపురం రాజారావు లు రాములు అవార్డుకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు.

సబ్ జైల్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి సన్యాశినాయుడు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక సబ్ జైల్‌ను మంగళవారం జిల్లా న్యాయాధికార సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి, ఆర్.సన్యాశినాయుడు సందర్శించారు. ఈ సంధర్భంగా జైల్‌లో ఉన్న ముద్దాయిలతో మాట్లాడుతూ మౌళిక వసతులు ఏలా ఉన్నాయని ప్రశ్నించారు. అలాగే వైద్య పరీక్షలు జైలు అధికారులు చేయిస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిల కేసులకు సంబంధించిన న్యాయవాదులను పెట్టుకోలేని వారు న్యాయాధికార సంస్థ న్యాయవాదులను సంప్రదిస్తే, ఉచితంగా మీ తరపున కేసు వాదిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరెంటెంట్, వినయ్‌కుమార్, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్య అన్నదానం కొనసాగిస్తాం

స్వచ్ఛంద సేవకులు డా.గుడ్ల బాబు

విశాలాంధ్ర - ఆమదాలవలస : పట్టణంలో కరోన సమయంలో పేదలకు అన్నం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి రోజుకు ఏభై మంది చెప్పున 140 రోజులు అన్నప్రసాదం అందించామని స్వచ్ఛంద సేవకులు డా.గుడ్ల బాబు తెలిపారు. మంగళ వారం నిత్య అన్న దానం లో భాగంగా తన పుట్టినరోజును పురస్కరించుకుని సుమారు 600 రూపాయలు విలువ చేసే కిరాణా సామాగ్రిని అన్నదానం తో పాటు అందించి అలాగే కరోన రెండో విడత సమయంలో 130 రోజులు పాటు ఏభై మందికి నిత్య అన్నదానంతో పాటు రాత్రి అల్పహారాన్ని కూడా అందించామని తెలిపారు. అనంతరం పట్టణంలో ని కొంతమంది దాతల ప్రోత్సాహం తో 116 రోజులు కొనసాగించామని వివరించారు. గత ఏడాది సంక్రాంతి సమయంలో గ్రామాలకు విచ్చేసిన కొంతమంది దాతలు ఈ నిత్య అన్నదానాన్ని కొనసాగించాలని వారి పిల్లలు బంధువులు పుట్టిన రోజు రోజులు పెళ్లిరోజులు వర్ధంతి లు సందర్భాలను పురస్కరించుకొని పట్టణంలో ని కొంతమంది నిరుపేదలను ఎంపిక చేసి వారికి ఏడాది పాటు శ్రీ శ్రీ శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరిదేవి నిత్య అన్న దానం పేరిట గుడ్ల బాబు, దుంపల శ్యామలరావు, గొండు రవి, బగాది భాస్కరరావు, పూణ్ణ రమేష్ లతో ఐదుగురు సభ్యులు కమీటీ నిర్ణయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ బుధవారం తో ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మరికొంత మంది దాతలు నిత్య అన్నదానాన్ని కొనసాగించాలని దాతలు ప్రోత్సా హాన్ని అందించారు. దీంతో మరికొంత కాలం అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించేందుకు కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో దుంపల శ్యామల రావు బాబులాల్ బి.బాల బి షణ్ముఖరావు తదితరులున్నారు.

మూగ జీవాలకు వైద్యం అవసరం : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - గార : మూగ జీవులైన పశువులకు వైద్యం అవసరం అని గుర్తించి పశు వైద్యాశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. గార మండలం శ్రీకూర్మం పంచాయతీ జల్లపేట గ్రామంలో పశుశంవర్ధక ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ముందుగా పశువైద్య శిభిరం ఏర్పాట్లు వరిశీలించి ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. పాడి పశువుల వలన నిత్యం ఆదాయం ఉంటుందని, రైతు సోదరులు పశువుల వ్యాధులకు కావలసిన వైద్యం అందించే నిమిత్తం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతు సోదరులు నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చికిత్సతో పాటు వాటికి కావలసిన మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి, ఏహెచ్ఏ, విఏఎస్, జీఎం, డాక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

అదనపు మంచినీటి ట్యాంక్‌ను మంజూరు చేయండి

విశాలాంధ్ర - మందస : మండలం రాంపురం పంచాయతీ పరిధిలో గల శ్రీరామ్ నగర్ కు అదనపు మంచినీటి ట్యాంక్‌ను మంజూరు చేసి త్రాగు నీరు సరఫరా చేయాలని శ్రీచండేశ్వర మత్సకార యువజన సంఘం మరియు స్థానిక ప్రజలు కోరారు. ఈ మేరకు మంగళ వారం ఎంపీడీఓ సూర్యానారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూరీ నీటిని సరపరా చేసే ఉద్దానం ప్రాజెక్ట్ పరిధిని పంచాయతీ పరిధిలో గల శ్రీరామ్ నగర్ కు వరకు పెంచాలని వారు కోరారు. శ్రీరామ్ నగర్‌లో ఉన్న వృద్ధులు, దీర్ఘ కాలిక వ్యాధులు తో బాధపడేవారు త్రాగు నీటి కొరకు కిలోమీటర్లు దూరం వెళ్ళ లేక అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీరామ్ నగర్ ప్రజల అవస్థలు దృష్టిలో పెట్టుకుని మంచినీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీచండేశ్వర మత్సకార యువజన సంఘం ప్రతినిధులు లక్ష్మణ రావు, ప్రకాష్ రాజు, విశ్వనాదం, బానుమతి, ఢిల్లెమ్మ, కాంతమ్మ, పూర్ణవతి, జయమ్మ, తులసి గంగ, ధనలక్ష్మి, సుజాత, జానకిబాయి, కేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ స్థలంపై అనుమానాలు!

సర్వే కోసం తహశీల్దార్‌కు లేఖ రాసిన ఎండోమెంట్

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణ శివారున శ్రీ విజయదుర్గా ఆలయ సమీపంలో కొత్తగా నిర్మాణం జరుగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణ స్థలం విషయంలో దేవాదా యశాఖ అధికారులకు ఆలస్యంగా అను మానాలు మొదలయ్యాయి. కొద్ది రోజుల క్రితమే నిర్మాణ పనులు ప్రారంభం కాగా ఆ స్థలం దేవాదాయ శాఖదా లేక జిరాయితీదా లెక్క తేల్చేందుకు కొద్ది రోజులు పనులు ఆపాలని సంబంధిత అధికారులు నిర్మాణదారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ,ఎండోమెంట్ ఆఫీసర్ రామారావు కలిసి ఆ ప్రాంతంలో ఉన్న దేవాదాయ భూములను పరిశీలించారు. దేవాదాయ రికార్డుల ప్రకారం సర్వే నెంబర్ 212/4లో 40సెంట్లు భూమి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. దీనికి సంబంధించి అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో దేవాదాయభూమికి హద్దులు నిర్ణయించాలని కోరుతూ ఆఘమేఘాలపై తహశీల్దార్ అప్పలస్వామికి మంగళవారం లేఖ అందజేశారు. రెండు రోజుల్లో సర్వే చేయించనున్నట్లు తహశీల్దార్ పేర్కొన్నట్లు దేవాదాయ అధికారులు చెబుతున్నారు. దేవాదాయ భూములకు సోంపేట ప్రాంతంలో ఎక్కడా సరైన రక్షణ లేకపోవడం, సంబంధిత శాఖ అధికారులు దీనిపై పట్టించుకోకపోవడంతో ఆయా భూములు అన్యాక్రాంతమవుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా రెవెన్యూ అధికారుల సర్వే సజావుగా జరిగినప్పుడే అసలు విషయం తెలుస్తోంది.

బ్రిటిష్ వారిని గడగడలాడించిన దేశభక్తులు లాలా లజపతిరాయ్

ఏఓ రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవి

విశాలాంధ్ర - కవిటి : గొప్ప దేశభక్తుడు బ్రిటిష్ వారికి ఎదిరించి గడగడలాడించిన లాలా లజపతిరాయ్ అని ఏవో రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవి ఉపాధ్యాయుడు సంతోష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కవిటి కళ్యాణి పాఠశాలలో ఆంధ్ర కేసరి లాలా లజపతిరాయ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో చాలా పారితోషికాలు వచ్చాయని కానీ పై చదువులకు పేదరికం అడ్డు వచ్చిందని చెప్పారు. ఆయన ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కలకత్తాలో న్యాయవాదిగా చేశారని ఆయన జీవితంలో జాతి రత్నాలు పుస్తకం చదవడంతో చరిత్ర తెలుసుకోగలిగాడని అన్నారు. అతని యొక్క అన్ హ్యాపీ ఇండియా, పంజాబ్, ద పీపుల్ వంటి గ్రంథాలు ఆయనకు చాలా ఇష్టమైనవని అన్నారు. హిందూ అనాధ శరణాలయం స్థాపించారని, కలకత్తాలో సమావేశమై సహాయం గూర్చి చర్చించారు. చివరకు పంజాబ్ లో ఆయన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా బ్రిటిష్ వారి దెబ్బలకు 17 రోజులు బాధపడి మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

మురికికాలువతో దుర్గంధం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట నడిబొడ్డున మెయిన్‌రోడ్డు నుంచి కోర్టుకు వెళ్లే వీధిలో ఉన్న మురికి కాలువను నెలల తరబడి పట్టించుకోవడం లేదని దీంతో మురికినీరు, చెత్తా చెదారాలు విపరీతంగా పెరిగిపోయి ఈ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపిస్తుందని అక్కడ ప్రజలు పేర్కొంటున్నారు. ఈ మురికి కాలువకు ఆనించి ఒకవైపు రోటరీక్లబ్ నీటి శుద్ధి ప్లాంట్ ఉండగా మరోవైపు సీతారాముల డోల మండపం ఉంది. ఈ కాలువ ప్రక్క నుంచే నిత్యమూ వందలాది మంది న్యాయస్థానాల కోసం వెళ్లేవారు, న్యాయవాదులు రాకపోకలు సాగిస్తుంటారు. ఆ ప్రక్కనే చిన్న పిల్లల ఆసుపత్రి కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో ఈ కాలువలో మురికినీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లడంతో అటువైపుగా నడిచి వెళ్లేవారంతా ముక్కులు మూసుకుని ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది ఇప్పటికైనా ఇటువంటి దుస్థితి పరిశీలించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని పేర్కొంటున్నారు.

జియో లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో జియో లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని, స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేసిన పలువురుకు మోక్ష బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సేవలందించారు. సుమారు 25మంది వ్యక్తులు రక్తాన్ని ఫౌండేషన్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో జియో లైఫ్ సేల్స్ అధికారి, ఆర్.వి.నారాయణశర్మ, కమర్షియల్ అధికారి, గుడివాడ రాజు, డి.జి.ఓ, వెంకటేష్, బోర శ్రీనివాసరావు, ముచ్చేటి సుధాకర్, బోర ప్రసాద్, చరణ్ పాల్గొన్నారు.

స్మశాన వాటికను మంజూరు చేయండి

ఎమ్మెల్యే, రమణమూర్తికి ముస్లిం సోదరులు విజ్ఞప్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో స్మశాన వాటికను మంజూరు చేయండని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తికి మంగళవారం ముస్లిం సోదరులు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సంధర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి స్మశాన వాటిక లేకపోవటంతో మృతదేహాలను పూడ్చేందుకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. ఈ విషయమై ముస్లింలకు స్థలాన్ని మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే, రమణమూర్తి సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతస్థులు పాల్గొన్నారు.

23 మందికి కంటి పరీక్షలు చేసిన డా.బాలగంగాధరరాజు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని గోపాలపెంట గ్రామంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక వెల్నెస్ కేంద్రంలో మాకివలస ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో కంటి శస్త్ర చికిత్స సహాయ వైద్యులు, డా.బాలగంగాధరరాజు సుమారు 23మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో నలుగురికి కంటి చికిత్స చేయాలని, ఉచితంగా చేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖకు సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపెంట గ్రామస్థులు, గదిలి మల్లేశ్వరరావు, తోట అప్పారావు, బొబ్బాది ఈశ్వరరావు, తోట భార్గవ్ పాల్గొన్నారు.

వేరుశనగలో విధిగా యాజమాన్య పద్ధతులు చేపట్టాలి

వ్యవసాయ సహాయ సంచాలకులు మధుబాబు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : రైతులు వేరుశనగ, నువ్వుల పంటలపై తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల తదితర అంశాలపై పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధుబాబు తెలియపరిచారు. వ్యవసాయ అధికారి దానకర్ణుడు ఆధ్వర్యంలో మంగళవారం గొప్పిలి, గోకర్ణపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ అపరాల పంట పూతదశలో 13-0-45 ఎరువును ఒక ఎకరాకు ఒక కేజీ చొప్పున పిచికారి చేయటం వలన దిగుబడి పెంచుకోవచ్చునన్నారు. వేరుశెనగలు జిప్సం ఎరువును 200 కేజీలు ఎకరానికి విధిగా వాడాలని, జిప్సం వాడటం వలన అధిక దిగుబడి సాధించవచ్చునని, సస్యరక్షణ చర్యలు విధిగా చేపట్టాలని కోరారు. స్పింక్లర్ పైప్లు రైతులు ఎవరికైనా కావాలంటే రైతూసేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనేక అంశాలను తెలియపరిచారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయనతోపాటు మండల వ్యవసాయధికారి దానకర్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు వాసు, పావని రైతులు తదితరులున్నారు.

కొబ్బరి చెట్ల ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యాన సహాయ సంచాలకులు ఎస్.శైలజ

విశాలాంధ్ర - కవిటి : కొబ్బరి చెట్ల ఇన్సూరెన్స్ రైతుల సద్వినియోగం చేసుకోవాలని టెక్కలి ఉద్యాన సహాయ సంచాలకులు ఎస్. శైలజ రైతులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం బైరిపురం గ్రామంలో ఉద్యానవన శాఖాధికారిని పి.మాధవిలత అధ్యక్షతన ఉద్యానవన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన సహాయ సంచాలకులు శైలజ మాట్లాడుతూ రైతులు తోటల్లో ఉన్న ఆరోగ్యకరమైన కొబ్బరి చెట్లకు 4-15,16-60 సంవత్సరాల చెట్లకు 1,2,3 సంవత్సరాల ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు.ఒక్కో చెట్టుకు వయసును బట్టి చెల్లించాల్సిన ప్రీమియం, ఇన్సూరెన్స్ వివరాలను రైతులకు వివరించారు.అనంతరం చండిపుట్టుగ రైతు సేవా కేంద్రంలో కవిటి మండలం గ్రామ వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో ఉద్యానశాఖ మరియు ఏపీఎంఐపీ పథకాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ బాలరాజు, ఎంపీఈవో లలిత, ఎంఐఏఓ, ఏపీఎంఐపి శరణ్య, రైతులు పాల్గొన్నారు.

కబ్జాలపై కదిలిన పోలీస్ యంత్రాంగం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేటలో చెలరేగి పోతున్న కబ్జాదారుల పట్ల దేవాదాయశాఖ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. పట్టణ శివారున విజయదుర్గా ఆలయం సమీపంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో బేసిరామచంద్రాపురం గ్రామానికి చెందిన వేణుగోపాలస్వామి ఆలయం భూముల్లో ఇటీవల కొందరు జేసీబీతో చదును చేసి సుమారు 20 సెంట్లు స్థలం కబ్జా చేయడంతో దీనిపై సంబంధిత అధికారులు స్పందించారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బెందాళం వెంకటరమణ, ఎండోమెంట్ అధికారి రామారావులు కలిసి కబ్జా స్థలాన్ని పరిశీలించి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై లవరాజు సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం కబ్జా చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ అధికారి రామారావు ఎస్సై లవరాజుకు పరిస్థితిని వివరించారు.

ఇళ్ల స్థలాల రద్దు ప్రకటనతో పేదలు ఆందోళన

విశాలాంధ్ర - పలాస/మందస : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తిగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం కొత్త మార్గదర్శకాల తో ఉత్తర్వులు జారీ చేసింది.దీనిలో భాగంగా గతంలో ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలు పొంది ఇంతవరకు ఇళ్లు నిర్మించు కోని నిరుపేదలకు చెందిన ఇళ్ల స్థలాల పట్టాలు రద్దుచేయాలని నిర్ణయించడం పట్ల పట్టాలు పొందిన పేద వర్గాల్లో నిరసన వ్యక్తం అవుతోంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోను రాష్ట్ర విభజన జరిగిన తర్వాత నవ్య ఆంధ్రప్రదేశ్ లో 2014 నుంచి 2023 సంవత్సరం వరకు దశాబ్దాలుగా ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గంలో వేలాది మంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు పొందారు .ఇళ్ల స్థలాలు పొందిన వారిలో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారే అధికశాతం మంది ఉన్నారు.వీరిలో ఆర్థిక స్తోమత లేక పోవడం వల్ల ప్రభుత్వాలు ఇళ్లు నిర్మించి పేదలకు ఇవ్వక



పోవడం వల్ల 70 శాతం మంది పేదలు ఇళ్లు పూర్తిగా నిర్మించు కోలేదు . కోలని ఇళ్లు నిర్మించు కొనేందుకు ప్రభుత్వాలు ఇచ్చిన ఆర్థిక సహాయం చాలక పేదలు ఇళ్లు పునాదులతోనే ఉండి పోయాయి.ఇటు వంటి పేదలపై ప్రస్తుత కూటమి ప్రభుత్వంకు జాలి,దయ ,సానుభూతి లేకుండా ఇళ్ల స్థలాల పట్టాలు రద్దు చేస్తామని ప్రకటించడం వల్ల పట్టాలు పొందిన పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇళ్లు పూర్తిగా లేని పేద వర్గాలకు ఇళ్లు స్థలాలు కాలనీ ఇళ్లు మంజూరు చేసి కూటమి ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలి గాని దశాబ్దాలు తరబడి పాలకులు దయాదాక్షిన్యాలతో ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన పేదల ఇళ్ల స్థలాలు పట్టాలు రద్దు చేస్తామనడం పట్ల కూటమి ప్రభుత్వ నిర్ణయం పట్ల అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న పార్టీ శ్రేణులు ముఖ్యంగా వామపక్షాలు ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న నిరు పేదలందరికీ కూటమి ప్రభుత్వం న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టి అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొందే విధంగా కృషి చేయాల్సింది పోయి ఇళ్ల స్థలాలు రద్దుకు మార్గదర్శకాలుతో కూడిన ఉత్తర్వులు జారీ చేయడం పట్లనిరు పేదలు అయిన లబ్ధి దారులు లబోదిబో మంటున్నారు.ఇళ్ల స్థలాలు రద్దు వంటి చర్యలు కూటమి ప్రభుత్వం పాల్పడితే ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకతతో నష్టం వాటిల్లుతుందని టిడిపి జనసేనా బీజేపీ కూటమి పార్టీలోని అనేకమంది కార్యకర్తలు బాహాటంగా అంటున్నారు .ఇళ్ల స్థలాలు రద్దుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటే భవిష్యత్ లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీగా నష్టం జరిగే సూచనలు ఉండవచ్చుని కూటమి పార్టీల కార్యకర్తలే బహిరంగంగా అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాలని ఇళ్ల స్థలాలు పొందిన లబ్దిదారులు కోరుతున్నారు.

చెరువుకు దారి చూపించండి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: గోవిందపురం ఎర్రబంధ చెరువుకు వెళ్ళడానికి దారి చూపించాలని రైతులు కోరారు. సోమవారం తహసిల్దార్ గ్రీవెన్స్ లో తహసిల్దార్ సీతారామయ్య కు వినతిపత్రం అందజేశారు.పూర్వం నుంచి రైతులు నడిచి వెళ్ళే దారి ఆక్రమణలకు గురైందని తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.పొలాలకు రైతులు వెళ్ళడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.వినతిపత్రం అందించిన వారిలో బమ్మిడి కేశవరావు, బద్రి చిన్నా రావు, డొక్కరి సవరయ్య,మృత్యుంజయ రావు తదితరులు ఉన్నారు.

సుందరీకరణ పనులు సత్వరమే పూర్తి చేయాలి

- రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా
- శోభ యాత్ర అత్యంత వైభవంగా ఏర్పాటు
- రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : శ్రీకాకుళం పట్టణం సుందరీకరణ పనులు సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో జరుగనున్న రథసప్తమి వేడుకల సందర్భంగా కొత్తరోడ్డు నుండి అరసవల్లి వరకు జరుగుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైడర్ లలో గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ముందుగానే విద్యుత్ ఫోల్స్, విద్యుత్ కనెక్షన్ వైర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

డే అండ్ నైట్ వద్ద జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించారు. వచ్చే నెల 2వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 4.5 కిలో మీటర్ల వరకు శోభా యాత్ర నిర్వహిస్తామన్నారు. యాత్ర ముందు ఏ కార్యక్రమాలు ఏర్పాటు చేశారని కలెక్టర్ ను అడుగగా శకటాలు, కోలాటం, తప్పెటగుళ్ళు, కర్రసాము, కొమ్ము డాన్స్, తదితరమైన కార్యక్రమాలు ఉంటాయని మంత్రికి కలెక్టర్ వివరించారు. అక్కడ నుండి చేరుకొని ఏడు రోడ్ల కూడలి వద్ద బ్యూటిఫికేషన్ గూర్చి చర్చించారు. మిల్లు జంక్షన్ వద్ద జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. జంక్షన్ వద్ద షాపులు తీసి ప్రస్తుతం ఉన్న షాపుల స్థానంలో నంబర్లు వేసి పక్కా షాపులు నిర్మించి నంబర్లు వారీగా ఎవరివి వారికి షాపులను అప్పగించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించారు. మిల్లు జంక్షన్ వద్ద ఏర్పాటు చేస్తున్న డివైడర్ పనులను పరిశీలించి మధ్యలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానం వద్ద ఏర్పాట్లు గూర్చి ఎఈ మంత్రికి వివరించారు. అరసవల్లి లో సుందరీకరణ పనులను పరిశీలించి సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ కు అభివృద్ధికి మూలం అరసవల్లి సూర్య నారాయణ స్వామి దేవస్థానమన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రం అభివృద్ధికి చురుకైన శాసన సభ్యులు, డైనమిక్ కలెక్టర్, అధికార యంత్రాంగం ఉందని, కేంద్రం నుండి ఇచ్చిన నిదులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ అహర్నిశలు శ్రమించి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. మిల్లు జంక్షన్ వద్ద 12 రకాల సూర్య నమస్కారాలు జరుగుతాయన్నారు. సూర్యనారాయణ స్వామి శోభా యాత్ర 4.5 కిలోమీటర్ల డే అండ్ నైట్ జంక్షన్ నుండి అరసవల్లి వరకు జిల్లా కలెక్టర్ చాలా బాగా ఏర్పాటు చేశారు. మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆముదాలవలస జంక్షన్ నుండి అరసవల్లి దేవస్థానం వరకు జరుగుతున్న పనులను పరిశీలించి శ్రీకాకుళం రూపు రేఖలు మారనున్నాయన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ప్రతీ ఇంటికి ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సూర్య నారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రసాదం స్కీం కింద వంద కోట్ల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఓఎన్జీసి, తదితర వాటి ద్వారా జిల్లాకు నిదులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి తీసుకువస్తారని వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అరసవల్లి దేవస్థానం ప్రాంతాల్లో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నట్లు వెల్లడించారు. భోగాపురం ఎయిర్ పోర్టు 2026 జూన్ నాటికి పూర్తి అయితే ఈ ప్రాంతం రూపు రేఖలు మారతాయన్నారు. రైల్వే జోన్ ఏర్పాటు జరుగుతోందన్నారు. ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ ప్లాంట్ కు 12 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకువచ్చినట్లు వివరించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ అయితే దానిని తప్పించి ముఖ్యమంత్రి నిదులు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, ఎస్ఈ సుగుణాకరరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ, డిపిఓ భారతి సౌజన్య, సూర్య నారాయణ స్వామి దేవస్థానం ఈవో భద్రాజి, తదితరులు పాల్గొన్నారు.

నెరవేరిన మినీ కమ్యూనిటీ భవనం కల

ఫలించిన వైస్ ఎంపీపీ లోతుగెడ్డ కృషి

విశాలాంధ్ర-కొత్తూరు : మండల కేంద్రం కొత్తూరు అల్లు వీధిలోనీ స్థానిక మహిళల విజ్ఞప్తి మేరకు మండల ప్రజాపరిషత్ గ్రాంట్ నుండి మహిళల కోసం మినీ కమ్యూనిటీ భవనాన్ని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు మంజూరు చేసారు. స్థానిక మహిళల కోరి నందున ఎప్పటినుండో కోరుకున్న భవనం కల ఇప్పటికి నెరవేరిందని హర్షం వ్యక్తం చేసారు.

అంగరంగ వైభవంగా పాలపోలమ్మ తల్లి వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : సంతబొమ్మాలి మండలం బోరుభద్ర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పాలపోలమ్మ తల్లి 5వ వార్షికోత్సవ ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పూలతో అలంకరించిన పల్లకిలో మేళ తాళాలు, భాజా భజంత్రీలు మధ్య తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామికి ముందుగా పూజ నిర్వహించి, హెూమం నిర్వహించారు. అనంతరం మహిళలు ముగ్రాటలు సమర్పించారు. గ్రామప్రజలు అందరూ భక్తి శ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మిస్టరీగా మారిన ఢిల్లీరావు మృతి..?

విశాలాంధ్ర-పలాస: మండలం చిన్ననీలావతి గ్రామానికి చెందిన తెప్పల ఢిల్లీరావు ఇటీవల రామక్రిష్ణాపురం గ్రామం సమీపంలో తన సొంత పొలంలో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడం ఈ ప్రాంతంలో కలకలం రేపింది. పౌరహక్కుల సంఘం సభ్యుడైన ఢిల్లీరావు మృతిపై అనేక అనుమానాలున్నాయని పౌర హక్కుల సంఘం నాయకులు ఆరోపిస్తూ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇంత వరకు ఎటువంటి దర్యాప్తు జరగకపోవడంతో ప్రజా సంఘాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఢిల్లీరావు మధ్యవర్తిత్వంతో కొంతమంది భూములను అమ్మకాలు జరిపినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై వివరాలు సేకరించడంతో అనేక కోణాలు బయట పడ్డాయి, చిన్న నీలావతి గ్రామనికి చెందిన సౌర మోహనరావు, లక్ష్మణరావులు ఇద్దరు అన్నదమ్ములు కాగా వీరికి ఇద్దరు చెల్లెలున్నారు. రామక్రిష్ణాపురం గ్రామం పరిది సర్వే నెం.143/1బిలో రెండు ఎకరాల భూములు ఉండడంతో సౌర మోహనరావు బార్య రుక్మిణి మధ్యవర్తుల ద్వారా 50 సెంట్లు భూమిని కాశీబుగ్గకు చెందిన ఒక డాక్టర్ కు 2016 మార్చి నెలలో 12 లక్షల రూపాయలకు అమ్మకాలు జరిపి రిజిస్ట్రేషన్ చేశారు.కొంత కాలం తరువాత ఈ 50 సెంట్ల భూమిని డాక్టర్ మరో వ్యక్తికి అమ్మకాలు జరిపారు. ఈ నేపద్యంలో మోహనరావు సోదరుడు లక్ష్మణరావు మద్య విబేదాలు రావడంతో భూములకు నంబంధించి 2019లో లక్ష్మణరావు కోర్టులో వాజ్యం వేసి డిక్రీ పొందారు. ఇద్దరు అన్నదమ్ములకు ఎకరా, ఇద్దరు అక్కచెల్లెలకు ఎకరా చొప్పున్న వంపిణీ చేయాలని కోర్టు తీర్పునిచ్చింది. అయితే ఈ తీర్పును నవాల్ చేస్తూ కొంతమంది మరలా కోర్టును ఆశ్రయించగా గతంలో ఇచ్చిన తీర్పునే కోర్టు ఖరారు చేసింది . లక్ష్మణరావు డిక్రి పొందిన భూముల అమ్మకాలు మాత్రం ఆగలేదు. 2020లో పురుషోత్తపురం, పద్మనాభపురం గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులతో పాటు మరో 6గురు వ్యక్తుల భాగస్వామ్యంతో తగాదాలో ఉన్న భూములనే కొనుగోలు చేశారు. ఈ ఆరుగురులో మృతుడు ఢిల్లీరావుకు కూడా భాగస్వామ్యం ఉండడం గమనార్హం. భూములు కొనుగోలు చేసే సమయంలో సహకరించిన పెద్దలకు 8వ వాటా వర్తిస్తుందని 90శాతం కొనుగోలుదారుడుకు మరో 10 శాతం సహకరించిన పెద్దలకు చెందుతుందని అగ్రిమెంటులో రాసుకున్నట్లు సమాచారం. వీరు కొనుగోలు చేసిన భూములను కాశీబుగ్గ కె.టి రోడ్డులో బైక్ మెకానిక్ గా ఉన్న వ్యక్తికి అమ్మకాలు జరిపారు. భూములకు సంబంధించి డిక్రీ లక్ష్మణరావుకు వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న మెకానిక్ పురుషోత్తపురం, పద్మనాభపురం గ్రామాలకు చెందిన వ్యక్తులతో ఈ నెల 19న మర్షణ పడ్డారు. 20కు తేదీన ఢిల్లీరావు మృతి చెందారు. ఇదిలా ఉండగా గతంలో కాశీబుగ్గకు చెందిన డాక్టర్ కొనుగోలు చేసిన 50 సెంట్లను వేరొక వ్యక్తికి అమ్మడంతో ఆ స్థలంపై చుట్టు ప్రహరీ గోడ నిర్మించేందుకు రాళ్లను వేస్తే వాటిని దొంగిలించారు. ఈ విషయమై ఆ వ్యక్తులు అమ్మకం చేసిన డాక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామం పెద్దలతో సమావేశం ఉందని మీరు ఆ సమావేశంలో పాల్గొని తమకు అమ్మకం చేసిన స్థలాన్ని గుర్తించాలని కోరడంతో ఆ సమావేశంలో డాక్టర్ పాల్గొన్నారు. అప్పటికి భూముల వ్యవహారం ఒక కొలిక్కి రాకపోవడంతో రెండో సమావేశం సంక్రాంతి పండుగ తరువాత నిర్వహిస్తామని వాయిదా పడడం... ఈ లోగా ఢిల్లీరావు మృతి చెందడం పై పౌరహక్కుల సంఘం నాయకులు మృతిపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంత తతంగం జరిగినా డాక్టరును కొంతమంది బలి పశువు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ భూములకు ఆయనకు ఎటువంటి సంబంధం లేకపోయినా తప్పుడు ప్రచారం చేస్తుండడం పట్ల ఆయన మనస్తాపం చెందుతున్నట్లు తెలుస్తోంది. రామక్రిష్ణాపురం భూముల్లో కొంతభాగం అనేక మందికి అమ్మకాలు జరిపినట్లు బోగట్టా. ఏదిఏమైనా ఢిల్లీరావు మృతి మిస్టరీగానే మిగిలిపోయింది.

రామాలయ నిర్మాణానికి రూ.25 వేలు విరాళం అందజేత

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు మండలం, పొన్నుటూరు కోలనీలో, గ్రామ పంచాయితీ ప్రజల సహకారముతో నిర్మించబడు తూన్న కోదండ రామాలయం నిర్మాణమునకు, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు గారు 25 వేల రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా రామరాజు గారు మాట్లాడుతూ-గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో, అందరి సహకారంతో ఇట్లాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎద్దు చామంతి,సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్ కుమార్ , రిటైర్డ్ వి.ఆర్.ఓ. బలగ అప్పారావు నాయుడు, గ్రామ పెద్దలు వి. చంద్రశేఖర రావు ,జి .పవన్ కళ్యాణ్, జి.కృష్ణారావు, కె. తిరుమలరావు, పి .శేఖర రావు, కె. గోవిందరావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత తీసుకువచ్చిన మోడల్ ప్రీ ప్రైమరీ స్కూల్స్ మరియు ఫౌండేషన్ స్కూల్స్ ఏర్పాట్లపై పలాస డివిజన్ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులతో పలాస ఆర్డిఓ జె వెంకటేష్ సమీక్షించారు. ఆర్డీఓ కార్యా లయంలో మంగళవారం నిర్వ హించిన ఈ సమావేశంలో గత ప్రభుత్వ కాలం లో చేసిన జీవో 117 రద్దు, పాఠశాలల రిఆర్గనైజేషన్ కార్యక్రమం జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. రీ ఆర్గనైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఏదైనా గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఎల్కేజీ యూకేజీ నిర్వహిస్తారని, ప్రాథమిక పాఠశాలలో మిగతా తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. ఒకే ప్రాంగణంలో రెండు ఉండడం వల్ల పిల్లలు తేలికగా ప్రాథమిక పాఠశాలలకు అలవాటు పడతారని అన్నారు. అదేవిదంగా 3,4,5 తరగతులను ప్రస్తుతం ఉన్న ఉన్నత పాఠశాల నుంచి వెనుక తీసుకొచ్చి, ప్రతి 45 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని కేటాయించే పద్ధతి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

తాళబద్ర ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలి

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు వినతి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి తాళబద్ర రైల్వే గేటు పై రైల్వే ఫ్లైఓవర్ ఉంచిన నిర్మించాలని టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పలాస నుండి అక్కుపల్లి మీదుగా వెళ్లేందుకు గేటు వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఉద్దాన ప్రజలు పలాస వెళ్లాలంటే తాళపత్ర గేటు వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నారని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి వజ్రపు కొత్తూరు మండలం తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు బల్లోజ్ శశిభూషణరావు మాజీ ఎంపీపీ దాసరి జైజై రావు సింగ్ పెల్లి బాలకృష్ణ ప్రభాకర్లు తీసుకువెళ్లారు. తక్షణమే ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

పనిబిల్లు చెల్లిస్తారా? కోర్టుకు వెళ్ళమంటారా?

పని ఒకరు... బిల్లు వేరొకరికి ఘటనపై అధికారులకు నిలదీత

విశాలాంధ్ర-పొందూరు : పని ఒకరుచేస్తే బిల్లు వేరొకరికి మంజూరు చేసిన అధికారుల నిర్లక్ష్యం పై టీడీపీ సీనియర్ నాయకులు కూన సత్యనారాయణ, సంభం దిత గుత్తేదారు బాణాన శేషగిరి మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో నిలదీసా రు. మండలం పెనుబర్తి పంచాయతీ అలమాజీపేటలో చేసిన రోడ్డు పనికి నిమిత్తం రూ బాడాన శేషగిరికి కోర్టు ఆదేశాలతో రూ. 4 లక్షలు చెల్లించారు. చెల్లించాల్సిన రెండవబిల్లు రూ. 3,24,939 ను 2022, జూలై నెలలో అధికారులు పెనుబర్తి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టి. మురళీకృష్ణ పేరున వెండర్ కోడ్ సృష్టించి బిల్లును అతని ఖాతాలో వేసా రు. పనిచేసిన గిరి ఎన్నిసార్లు అధికారులను ప్రశ్నించినా సమాదానం ఇవ్వలేదు. ప్రభుత్వ 0 మారినతరువాత అధికారుల నిర్వాకం బయటపడింది. పనిచేసిన గిరికి బదులు వేరొక వ్యక్తికి బిలు చెల్లించినట్లు నిర్ధారణ అవ్వడంతో అధికారులను నిలదీసారు. పంచాయతి 1 3 4 మారినతరువాత అధికారుల నిర్వాకం బయటపడింది. పనిచేసిన గిరికి బదులు వేరొక వ్యక్తికి బిల్లు చెల్లించినట్లు నిర్ధారణ అవ్వడంతో అధికారులను నిలదీసారు. పంచాయ తీరాజ్ ఈఈ సైతం తప్పుడు వెండరోకోడ్తో వేరొకరికి బిల్లు చెల్లించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చినా అధికారులు స్పందించడంలేదు. ఎంఎల్ఎ కూన రవి కుమార్ సైతం ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అయినా సరైన చర్యలు తీసుకోకపోవడంతో పెనుబర్తి మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకుల కూన సత్యనారాయణ, గుత్తేదారు బాణాన గిరి, వార్డుసభ్యుడు బాడాన శ్రీహరి మంగళ వారం ఎంపీడీవో మన్మధ రావును కలిసి బిల్లు తక్షణమే మంజూరు చేస్తారా? బాధ్యులైన అదికారులపై కోర్టుకు వెళ్ళమంటారా అని ప్రశ్నించారు. చర్యలు తీసుకుంటామని, బిల్లు తిరిగి ఇచ్చేఏర్పాట్లు చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు.

డిగ్రీ కోర్సుల పరీక్షల విధానం బలోపేతానికి చర్యలు

- వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో డిగ్రీ కోర్సుల ప్రాక్టికల్స్ మరింత పారదర్శకంగా, పూర్తిస్థాయి పర్యవేక్షణలో నిర్వహించ నున్నట్టు వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని తెలిపారు. వర్సిటీ అకడమిక్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ కె.స్వప్నవాహిని ఆధ్వర్యంలో వర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల సైన్స్ సబ్జెక్ట్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వీసీ మాట్లాడుతూ ఆయా సబ్జెక్ట్ ప్రాక్టికల్స్కు కేంద్రాలను కొన్ని ముఖ్యమైన కళాశాలలకు పరిమితం చేయనున్నట్టు చెప్పారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు అవసరమైన చోట్ల స్క్వాడ్, పరిశీలకులను వర్సిటీ నియమిస్తుందన్నారు. ప్రాక్టికల్స్ పరీక్షలు ముగిసిన తర్వాత ఆన్లైన్లో మార్కులు నమోదుకు పరీక్షల ఎక్స్టర్నల్స్కు అవకాశం కల్పిస్తామన్నారు. పరీ క్షల అనంతరం ప్రాక్టికల్స్ ఆన్సర్ స్క్రిప్టను తిరిగి యూనివర్సిటీలకు తప్పనిసరిగా పంపించాలన్నారు. ఈ సమావేశంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డీన్లు డాక్టర్ ఎన్. లోకేశ్వరి, డాక్టర్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

100 మందికి కంటి పరీక్షలు

విశాలాంధ్ర-పలాస : జాతీయ రహదారి భద్రత ఉత్సవాలలో భాగంగా పలాస మండలం లక్ష్మీపురం టోల్ ప్లాజా ఆవరణం లో ఉచిత కంటి శిబిరాన్ని సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి వారిచే మంగళవారం రోడ్డు వినియోగ దారులకు డ్రైవర్లు మరియు టోల్ సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఇందులో సుమారు 100 మంది సభ్యులకు పైగా కంటి పరీక్షలు నిర్వహించారు.వారికి ఉచితంగా కంటి చుక్కలను అద్దాలను అందజేశారు.ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ మేనేజర్ సెంథిల్ కుమార్ వివికెవి ప్రసాద్ టోల్ ప్లాజా మేనేజర్ అనీష్ జాన్, టోల్ ఐఎంటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఏ రెడ్డి శాంతికి కృతజ్ఞతలు తెలిపిన నాగేంద్ర

వైసిపి జిల్లా కార్యదర్శిగా నాగేంద్ర ఎన్నిక

విశాలాంధ్ర-కొత్తూరు : వైసిపి జిల్లా కార్యదర్శిగా కొత్తూరు. మండల వైసిపి యువనేత గండవరపు నాగేంద్ర ను ఆ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది కోత్తూరు మండలం ఓంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గందవరపు నాగేంద్రకు శ్రీకాకుళం పార్టీలో క్రియాశీల కార్యదర్శి పదవి లభించడంతో ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిని కార్యాలయంలో నాగేంద్ర కోత్తూరు మండల వైసిపి నాయకులతో కలసి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ వైయఆర్సిపి పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోత్తూరు మండల మాజీ పిఏసియస్ చింతాడ సూర్యనారాయణ, ఎంపిపి ప్రతినిధి సవర రమేష్, కోత్తూరు ఎంపిటిసి గండివలస ఆనంద్, పారాపురం ఎంపిటిసి, లక్ష్మీనారాయణ, కోత్తూరు మండల కార్యదర్శి వరహాలింగం, నియోజకవర్గం వైసిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

ఆర్టీసీ ఎండీని కలిసిన రిటైర్డ్ ఉద్యోగులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, డిజిపి ద్వారకా తిరుమలరావు ను రిటైర్డ్ ఉద్యోగులు కలిసి సమస్యలు వివరించారు. మంగళవారం వినతిపత్రం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఆర్.టి.సి. మేనేజింగ్ డైరెక్టర్, డి.జి.పి. ద్వారకా తిరుమలరావు శ్రీకాకుళం విచ్చేసిన సందర్భంలో రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్(రి. నెం. 411/2014) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. ఎస్. ఆర్. శర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్..అప్పారావు, జిల్లా అధ్యక్షులు ఆర్.పి.రావు, జిల్లా కమిటీ సభ్యులు ఆయనను కలిసారు. దహనఖర్చులు రూ.15వేలు నుంచి రూ.25000 పెంచినందుకు హర్షం వ్యక్తపరుస్తూ, ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఏ.పి.పి.టి.డి రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎంక్యాష్ మెంట్స్, సూపర్ లగ్జరీ, హయ్యర్ పెన్షన్ డిమాండ్ లెటర్స్ వచ్చి ఆన్ లైన్ అవగాహనలేక పోయిన వారి కి డబ్బులు కట్టుకొనేందుకు మరొక అవకాశం కల్పించే విధంగా ఇ. పి. ఎఫ్. ఓ హైదరాబాద్ వారి తో చర్చించి మరొక అవకాశం కల్పించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. శ్రీకాకూళం లో జెమ్స్ హాస్పిటల్లో రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సదుపాయం కల్పించే విధంగా కార్పొరేట్ హాస్పిటల్గా అనుమతించాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులు ఇచ్చిన సమస్యలపై ఎం.డి. సానుకూలంగా స్పందించి తగున్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ద్వారకా తిరుమలరావు కు ధన్యవాదాలు తెలిపి కలసినవారిలో ఎస్. ఎస్. ఆర్. శర్మ, ఎస్. అప్పారావు, ఆర్. పి. రావులతోపాటు ఉమా, ఎన్. ఆర్. పి. రావు, సత్యం, నారాయణ, పి. ఇ. రావు, ప్రసాద్, జి. ప్రసాద్ లు ఉన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరేడ్ల విజయ గౌరీని గెలిపించండి

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు జగదీష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్ బాబురావు పాల్గొని మాట్లాడుతూ ఉద్యమ అభ్యర్థి, విద్యారంగంలో అపారమైన అనుభవం కలిగిన, ప్రతి అంశం మీద అవగాహన కలిగిన వ్యక్తివిద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఎం మురళి ప్రకాష్ మాట్లాడుతూ ఊరి బడిని ఊరి వెయ్యొద్దని డిమాండ్ చేశారు. సిపిఎస్ కో కన్వీనర్ జానకిరావు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సీతం నాయుడు, మండల కోశాధికారి మనోజ్ మహారణా, సూర్యం, సందీప్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చెన్న సమక్షంలో టీడీపీలో చేరిన వైసిపి కౌన్సిలర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మన్యం జిల్లా పాలకొండ 2వ వార్డు వైసిపి.కు చెందిన కౌన్సిలర్ ఆకుల రాజేశ్వరి, రాష్ట్ర వ్యవసాయ శాఖ, పార్వతీపురం మన్యం జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో మంగళవారం టీడీపీ లో చేరారు. కౌన్సిలర్ తో పాటు ప్రతినిధి ఆకుల కుమార్, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ గుమ్మడి సింహాద్రి, మాజీ కోటదుర్గ ఛైర్మన్ శానపు సర్వారావు, పాలకొండ మండలం పొట్లి గ్రామ మాజీ సర్పంచ్ కర్నేన గణేష్, తదితరులు ఉన్నారు.

ఆరుగురు పంచాయతీ కార్యదర్శులకు షోకాజు నోటీసులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎచ్చెర్ల మండలంలోని ఫరీద్పట పంచాయతీలో గడిచిన కొన్నేళ్లుగా రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంతో న్యాయవాది, స్థానిక తెదేపా నాయకుడు కొత్తకోట అమ్మినాయుడు ఇటీవల జిల్లా గ్రీవెన్స్లో ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు తీవ్రంగా స్పందించి ఈ గ్రామ పంచాయతీలో గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఇందుకు బాధ్యులైన ఆరుగురు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు మంగళవారం జారీ చేశారు. కొన్నేళ్లుగా పంచాయతీకి సంబంధించిన రికార్డుల నిర్వహణ లేకపోవడంతో ఇటీవల జిల్లా కలెక్టర్ నిర్వహించిన ఫిర్యాదుల విభాగంలో న్యాయవాది అమ్మినాయుడు ఫిర్యాదు చేశారు. ఈ పంచాయతీలో గతంలో కార్యదర్శులుగా పనిచేసిన ఎస్.సాయికిరణ్, పి.జగదీష్, అబ్దుల్ సం షన్ బేగం, ఎం. రాజేశ్వరి, పి.శ్రీనివాసరావు, పి. సుధారాణిలకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ పంచాయితీలో రికార లు నిర్వహణ విషయమై ఎందుకు చర్యలు తీసుకోకూడదోనని వివరణ ఇవ్వాలని డీపీవో కె. భారతి సౌజన్య షోకాజు నోటీసులు పేర్కొన్నారు.

హెల్మెట్ ధరించాల్సిందే : ఎస్సై యాసిన్

విశాలాంధ్ర-హిరమండలం : ద్విచక్ర వాహనాలు నడిపిన ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాల్సిందేనని స్థానిక ఎస్సై మహమ్మద్ యాసిన్ మంగళవారం హిరమండలం లోని చిన్న కోరాడ జంక్షన్ వద్ద వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. కోరాడ జంక్షన్లో హెల్మెట్ వాడితే ప్రమాదాల నుంచి మనలను మనం రక్షించుకోగలమని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం డి యాసిన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేసి చాలా మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, సిసి కెమెరాలు చూసి చర్యలు తీసుకునే విధానం తగ్గించి నేరుగా రోడ్లపైనే నిలబడి చలాన్లు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఇక నుంచి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆదేశాలు ప్రభుత్వం జారీ చేయడం జరిగిందని అన్నారు. 99 శాతం మంది హెల్మెట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారని ఇది ఎంత మాత్రం క్షేమం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. వాహనాలు నడిపే వ్యక్తి కాకుండా వెనుకున కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని కోర్టు ఆదేశించిందని ఒక్క హెల్మెట్ విషయమే కాకుండా ఆటోల్లో కూడా పరిమితికి మించి జనాలను ఎక్కిస్తున్నారని దీనిపై కూడా దృష్టించిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు బహుకరణ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం బాతుపురం హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు యూనిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్.ఎస్.సి.ఆల్ ఇన్ వన్ గైడ్ పుస్తకాలు పంపిణీ చేశారు. యూనిటీ ఫౌండేషన్ అధ్యక్షులు కిరణ్ ఈ.శ్రీధర్ మాట్లాడుతూ ఈవిద్య సంవత్సరంలో విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులపై భారం పడకూడదనే ఉద్దేశంతో ఎస్ఎస్ సి ఆల్ ఇన్ వన్ గైడ్ పుస్తకాలను వితరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ విద్య సంవత్సరంలో ఫలితాల్లో మొదటి స్థానం పొందిన వారికి (స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్) ట్యాగ్ తో ట్రోఫీతోపాటు నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మౌళి,విక్కీ హరీష్,వృద్వి ప్రధానోపాధ్యాయులు సుభాష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.